www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 356 ISSUE : 356 | శనివారం, 23 మే, 2026 SATURDAY, MAY 23, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## రాజ్యసభ ఎన్నికల భేరి!

- ఏపీ సహా 10 రాష్ట్రాల్లో 26 స్థానాలకు 18న పోలింగ్ • షెడ్యూల్ విడుదల



2 లో..

# నేడు యాదగిరిగుట్టకు ముఖ్యమంత్రి



- పెద్దగుట్ట టెంపుల్ సిటీలో వేద పాఠశాలకు భూమిపూజ
- రూ.100 కోట్లతో నాలుగు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వేద పాఠశాలకు భూమిపూజ, లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరుతారు. అనంతరం 9:15 గంటలకు ప్రతిపాదిత వేద పాఠశాల స్థలానికి చేరుకుంటారు. 9:15 నుంచి 9:45 మధ్య వేద పాఠశాలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. సరిగ్గా ఉదయం 9:37 గంటలకు ఎసఎలఎనఎస్‌డీ వేద పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. 9:50కు వేద పాఠశాల స్థలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బయలుదేరుతారు రేవంత్ రెడ్డి. 10 గంటలకు దేవాలయానికి చేరుకుంటారు. 10 నుంచి 10:30 వరకూ స్వామివారిని దర్శించుకుంటారు. 10:30కు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి 10:40కి అక్కడికి చేరుకుంటారు. దయం 10:40 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. 11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11:10కి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం 11:15కు యాదగిరిగుట్ట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.



## రూ.కోట్లలో డిప్యూటీ కలెక్టర్ అక్రమాస్తులు

- అక్రమ ఆస్తులపై ఏసీబీ సోదాలు
- రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లు
- నారపల్లిలో 2 ఎకరాల్లో ఫాంహౌస్
- భారీగా ప్రభుత్వ భూములు సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు
- అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు

2 లో..



## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా?

- మిగతా వారికి కూడా ఈ ప్రయోజనం అందవద్దా? • కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కావాలి?
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా? • ఐఏఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా? • సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

2 లో..

## సీఎంను కలిసిన లంబాడా ప్రతినిధులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో లంబాడ ప్రజాప్రతినిధులు కలిశారు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో 'సంత్ సేవాలాల్ కార్పొరేషన' ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఎంను కలిసిన వారిలో ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ ఉన్నారు.





## మునుగోడు అభివృద్ధి ప్రధాత రాజగోపాల్‌రెడ్డి

- ఆయనపై అసత్య ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు
- రాజగోపాల్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యంలేక బీఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలు • మునుగోడు ఎన్నికల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజు గౌడ్

చౌటుప్పల్, (వార్తా వేదిక సూర్య)-మే22 :

రాజగోపాల్ రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని మునుగోడు ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాబు రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలో కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజు గౌడ్ మాట్లాడారు. తెలంగాణ ఫైర్ బ్రాండ్ మునుగోడు అభివృద్ధి ప్రదాత అవినీతి మచ్చలేని నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీద మరియు అయన ఆశయ సాధనలో సైనికుడిగా పని చేస్తున్న నా పైన సోషల్ మీడియాలో నిరధార, అసత్య ప్రచారాలు చేస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము,ధైర్యం లేక బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఒక బీసీ బిడ్డ ఎదుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక మిగతా 2లో..

# మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం • దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు • పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు • విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు • రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు వడ్డీ లేని రుణాలు • బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్,్గనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,్గనాన్స్ 'ఎ'లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ. 9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్'డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం మిగతా 2లో..



## బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీ రద్దు

- ఫార్మాసిటీ భూములను మళ్లించేలా రేవంత్ ప్రభుత్వం ప్రయత్నం
- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారానికి యత్నం • మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు

2 లో..



## 2,000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్.. అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్

- అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ

## డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తెలంగాణ రోల్‌మోడల్

- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్' • ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్‌ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం' • 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్–2026'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం మిగతా 2లో..




## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా • విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక • అంతలోనే రాజీనామా.. సర్వత్రా చర్చ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:



తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించిం ది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 356 వార్త వేదిక సూర్య శనివారం, 23 మే, 2026

## మునుగోడు అభివృద్ధి ప్రధాత

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పోతున్నారని అని తన కష్టపడ్డి ఎదిగి ఆర్థికంగా బలపడి ఒక కారు కొంటే దాని కూడా ఓర్వలేకపోతున్న మీ కుటిల బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. పచ్చ కామెర్లు వచ్చినోడుకి లోకం అంత పచ్చగా కన్పిస్తది అన్నట్టు బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నపుడు అవినీతీ, అక్రమాలు చేస్తూ డబ్బే పరామవధిగా మీరు వ్యవహారించారు కాబట్టి,మేము కష్టపడి సంపాదించిన మీకు అలా అనిపియ్యడంలో ఆశ్చర్యం ఏమి లేదని ఎద్దేవ చేశారు. కానీ మేము పని చేసేది నిక్కసైన నిజాయతీ గల నాయకుడు రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మా పార్టీలో కానీ, మునుగోడు నియోజకవర్గంలో కానీ అవినీతికి తావు ఇవ్వబోమని ఆయన పేర్కొన్నారు. మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మీరు మీ పింక్ మీడియా కలిసి ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన తెలంగాణ సమాజానికి మునుగోడు ప్రజలకు రాజగోపాల్ రెడ్డి అంటే ఏంటో తెలుసు అని అన్నారు. ఇంకొకసారి ఇలాంటి పెయిడ్ చానెల్స్, పెయిడ్ అకౌంట్స్ మరియు మీ పింక్ సోషల్ మీడియా నుండి అసత్య వార్తలను ప్రచారం చేస్తే బి ఆర్ ఎస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వినర్సింహగౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోట్లల్లో డిప్యూటీ కలెక్టర్ అక్రమాస్తులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

మేడ్చల్ ' మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గతంలో పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు. తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. భూములను తన మామ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి.. ఆ తర్వాత రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్టు అధికారులు గుర్తించారు. ఓ రియల్టర్ నుంచి 10 ఎ'లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్టు ఏసీబీ గుర్తించింది.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫ్నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ'డ్జిన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ఫ్నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప'టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ఫ్నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసర ముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికల భేరి!

న్యూఢిల్లీ, మే 22: దేశవ్యాప్తంగా 26 రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల కమిషన్ శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ సహా 10 రాష్ట్రాల్లో జూన్-జూలై నెలల్లో పదవీ విరమణ చేయనున్న 24మంది సభ్యుల స్థానాలకు రెగ్యులర్ ఎన్నికలు జరు పనుంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో రాజీనామా లతో ఖాళీ అయిన మరో రెండు స్థానాలకు ఉపఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. 26 స్థానాలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ జూన్ 1వ తేదీన వెలువడనుంది. ఆంధ్రప్రదేశ్(4), గుజరాత్ (4), కర్ణాటక(4), మధ్యప్రదేశ్(3), రాజస్థా న్ (3), జార్ఖండ్(2), ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం, మహారాష్ట్ర, తమిళనాడుల్లో ఒక్కో స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. జూన్ 18న పోలింగ్ నిర్వహిస్తారు. అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, మాజీ ప్రధాని దేవెగౌడ, ఖర్గే, దిగ్విజయ్ సింగ్, కేంద్ర మంత్రులు జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టూల పదవీ కాలం జూన్‌లో ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీ రద్దు

- ఫార్మాసిటీ భూములను మళ్లించేలా రేవంత్ ప్రభుత్వం ప్రయత్నం
- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారానికి యత్నం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

బీఆరఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75 శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆరఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏవి చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ఎ''లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆరఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## 2,000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్..

# అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే22:

నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్సప'లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆరఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ యరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్సప'లాంట్లు, రీ'ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం. నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే, సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తాయన్నారు.

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా?



న్యూఢిల్లీ, మే22: రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అద్వితీయ వి షయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నా రు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరి యు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పా రు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ లు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థు లకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం'అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు.

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సవిక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆరఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్ మే 22 వార్తా వేదిక సూర్య

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలలోని వివిధ గ్రామాలకు 109 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో(లక్కారం) శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వినర్సింహగౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి శ్రీకారం

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :





రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్, ఈర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, నర్సింహా రెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రామ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం

**వడ్ల కొనుగోలులో ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న రైస్ మిల్లర్ల యాజమాన్యం**

**ప్రభుత్వ మాటలకు, చేతలకు పొంతన లేదు.**

**మిల్లుల వద్ద దిగుమతి కానీ ధాన్యం, రెండు నెలలుగా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్న రైతులు**

**రాజకీయ నాయకుల లాగా అధికారుల ప్రకటనలు**

**జిల్లా రైతాంగ సమస్యలపై అఖిలపక్షాన్ని పిలవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్.**

యాదాద్రి భువనగిరి మే 22 వార్తా వేదిక సూర్య



వడ్ల కొనుగోలులో రైతులను నిలువు దోపిడి చేస్తున్న, సర్కార్ పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ లో గల ప్రాథమిక సహకార సంఘం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారనిన్నారు. జిల్లావ్యాప్తంగా రైతుల వడ్ల కొనుగోలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారనిన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదనిన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల ఎగుమతి చేయక రెండు నెలలుగా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్నమని, మిల్లర్ల యాజమాన్యం ఒక్క లారీ దిగుమతి కోసం ఆరు రోజుల సమయం తీసుకోవడంతో లారీల కొరత ఏర్పడి వడ్ల కొనుగోలు ఆలస్యం జరుగుతుందని తెలిపారు. వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారనిన్నారు రైతుల సమస్యలను సిపిఎం బృందం ప్రాథమిక సహకార సంఘం కమిటీ చైర్మన్ కు రైతుల సమస్యలను ఫోన్లో తెలియజేయడం జరిగింది. జిల్లా రైతాంగం ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు రాజకీయ నాయకులగా ప్రకటనలు ఇస్తున్నారనిన్నారు. వడ్ల కొనుగోలు జరగకపోవడంతో రైతులు వాతావరణ మార్పులతో బెంబేలెత్తుతున్నారనిన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని వడ్ల కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రైస్ మిల్లర్ల యాజమాన్యం వడ్ల కొనుగోలు విషయంలోతీరు మార్చుకోవాలని, లారీల కొరతను లేకుండా చూడాలని,జిల్లా యంత్రాంగం స్పందించి వడ్ల కొనుగోలును వేగవంతంగా చేపట్టాలనిన్నారు. జిల్లా రైతాంగ సమస్యలపై అఖిలపక్షాన్ని పిలవాలని కోరారు. జిల్లా రైతాంగ సమస్యలను తీర్చకుంటే పెద్ద ఎత్తున జిల్లావ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శ వర్గ సభ్యులు వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, సిపిఎం నాయకులు వల్దాస్ వెంకటేష్, బండి రవి, రైతులు నరాల బాల నర్సమ్మ, కుచ్చుల హనుమంతు, కుచ్చుల బాలయ్య, జంగప్ప, నరసింహ, కృష్ణ పాల్గొన్నారు.

# సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి సమన్వయ సమావేశం



**- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి**

**- బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతమే లక్ష్యం**

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో విజయ వంతంగా జరిగింది. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షత వహించారు.సమావేశంలో ప్రధానంగా సార్ డివిజన్‌కు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా కాలనీల అభివృద్ధి, డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, స్థానిక మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అదేవిధంగా పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమన్వయం, ప్రజల్లో పార్టీ కార్యక్రమాల విస్తరణ మరియు రాబోయే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించే దిశగా నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదికే రాజు, అడికే మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, జి శ్రవణ్ కుమార్, గూడూరి అంజి, రామకృష్ణ, జోగు నగేష్, పి నందు, రవి కుమార్, సురేష్ యాదవ్, సాయి కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# దివ్యాంగుల కుటుంబాలకు ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలి

**- తెలంగాణ ప్రభుత్వానికి వాయిస్ ఆఫ్ ది పీపుల్ అసోసియేషన్ విజ్ఞప్తి**

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :



దివ్యాంగుల కుటుంబాలు ఎదుర్కొం టున్న ఆరోగ్య సమస్యలు, భారీ వైద్య ఖర్చులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య భద్రతా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని వాయిస్ ఆఫ్ ది పీపుల్ అసోసియేషన్ (వి.ఓ.టి.పి.ఏ) డిమాండ్ చేసింది. దివ్యాంగుల హక్కుల చట్టం--2016 అమలులో భాగంగా దివ్యాంగుల సంక్షేమం కోసం మూడు కీలక డిమాండ్లను సంస్థ తెలంగాణ ప్రభుత్వానికిసమర్పించింది.వి.ఓ.టి.పి.ఏ ప్రతిపాదించిన డిమాండ్లలో దివ్యాంగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఒకే పాలసీ కింద పూర్తి సబ్సిడీతో రాష్ట్ర ఆరోగ్య బీమా పథకం అమలు చేయడం, తెలంగా ణలోని అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఆసు పత్రుల్లో 100 శాతం నగదు రహిత వైద్య సేవలు అందుబాటులోకి తేవడం, సాధారణ వైద్య సేవలతో పాటు శారీరక చికిత్స, సహాయక పరికరాలు వంటి ప్రత్యేక అవసరాలను కూడా ఆరోగ్య పథకంలో చేర్చడం ఉన్నాయి.

ఈ సందర్భంగా వి.ఓ.టి.పి.ఏ వ్యవస్థాపకులు ఖాజి మిస్బ అహ్మద్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వం పెన్షన్ల రూపంలో సహాయం అందిస్తున్నప్పటికీ, ప్రత్యేక ఆరోగ్య బీమా రక్షణ లేకపోవడం వల్ల దివ్యాంగుల కుటుంబాలు ఒక్క వైద్య అత్యవసర పరిస్థితితోనే తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అందు బాటులో ఉండే నగదు రహిత వైద్య సేవలు దివ్యాంగుల గౌరవప్రద జీవనానికి అత్యంత అవసరం అని పేర్కొన్నారు.దివ్యాంగుల కుటుంబాలకు రక్షణాత్మక ఆరోగ్య భద్రత కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వి.ఓ.టి.పి.ఏ కోరారు.




# ప్రభుత్వ ప్రకటనపై కార్మిక వర్గాలను మోసం చేయడమే

**ఏఐటియుసి నేత వణంపల్లి జైపాల్ రెడ్డి మండిపాటు**

**- కనీస వేతనాల పెంపు పారిశ్రామిక కార్మికులకే పరిమితం**

**- మున్సిపల్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వర్తించదు**

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :

రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన కనీస వేతనాల పెంపు కేవలం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని పారిశ్రామిక వాడలలో (ఇండస్ట్రీస్) పనిచేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థల్లోని లక్షలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి, మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వణంపల్లి జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేసిన ప్రకటన కార్మికులను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు.పరిశ్రమల కార్మికులను మూడు జోన్లుగా విభజించి, ప్రభుత్వం □20,000 వేతనం పెంచామని చెప్పుకోవడం కేవలం ప్రచార ఆర్భాటమేనని ఆయన విమర్శించారు. ఈ పెరిగిన వేతనం కేవలం 'హై-స్కిల్డ్' (నైపుణ్యం కలిగిన) కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నైపుణ్యం లేని సాధారణ కార్మికునికి (అన్‌స్కిల్డ్) ప్రకటించిన కనీస వేతనం □16,000 మాత్రమేనని, ఇందులో ఈఎస్ఐ, పిఎఫ్ కటింగులు పోను కార్మికుడి చేతికి వచ్చేది కేవలం □13,000 మాత్రమేనని లెక్కలతో సహా చూపించారు. గ్రేటర్ హైదరాబాద్ వంటి నగరాల్లో పెరుగుతున్న నిత్యవసర ధరల దృష్ట్యా, ఒక కార్మిక కుటుంబం గౌరవప్రదంగా జీవించాలంటే కనీస వేతనం □26,000 అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నప్పటికీ, ప్రభుత్వ రంగ కార్మికుల పట్ల నేటికీ ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని జైపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల క్రింది విభాగాల వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు.

జలమండలి (వాటర్ వర్క్స్) మరియు ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థలు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు, మలేరియా డిపార్ట్‌మెంట్ సిబ్బంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు 90 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా సేవలు అందిస్తున్నారు. తమకు కూడా జీతాలు పెరిగాయని వారంతా భావిస్తున్నారు. కానీ, ఈ పెంపు ప్రభుత్వ రంగ కార్మికులకు కాదని, కేవలం ప్రైవేట్ పరిశ్రమల వారికేనని వారు గ్రహించాలి.ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం వెంటనే రెండవ పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే వారికి కనీస బేసిక్ వేతనం అందుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కాకుండా, శ్రమజీవుల సంక్షేమం కోసం పనిచేయాలని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ □26,000 కనీస వేతనం అమలు చేయాలని అన్ని కార్మిక సంఘాల తరఫున ఆయన డిమాండ్ చేశారు.

# కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదంటూ ఏఐటీయూసీ ఆగ్రహం

**రూ.26 వేల కనీస వేతనం ప్రకటించాలని ప్రభుత్వానికి పానుగంటి పర్వతాలు డిమాండ్**

మైలర్ దేవ్ పల్లి,మే 22 ( వార్త వేదిక సూర్య ) :



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 14 సంవత్సరాల తరువాత కనీస వేతనాలను సవరించడం స్వాగతిం చదగ్గ విషయమే అయినప్పటికీ, పెరిగిన ధరలు, కార్మికుల జీవన వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఆశాస్త్రీయంగా వేతనాలు నిర్ణయించిందని విమర్శించారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 26 నుంచి అమల్లోకి వచ్చేలా కొత్త కనీస వేతనాలను ప్రకటించిందని, దీనివల్ల కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పడం సరైనదే అయినప్పటికీ, వాస్తవానికి కార్మికులకు ఉపయోగపడే స్థాయిలో పెంపు లేదన్నారు. కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను, కనీస వేతనాల సలహా మండలి సిఫార్సులను ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపిం చారు.రాష్ట్రాన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలుగా మూడు జోన్లుగా విభజించి వేర్వేరు వేతనాలు నిర్ణయించడం కార్మికుల్లో అసంతృప్తి కలిగిస్తోందన్నారు. అలాగే అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ అంటూ నాలుగు కేటగిరీలుగా విభజించి అన్ని రంగాలకు ఒకే తరహా వేతనాలు అమలు చేయడం వల్ల పలు రంగాల కార్మికులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నా రు.ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.16 వేల, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.17 వేల, స్కిల్డ్ కార్మికులకు రూ.18,500, హైస్కిల్డ్ కార్మికులకు రూ.20 వేల వేతనాలు నిర్ణయించినప్పటికీ, ఇప్పటికే అమల్లో ఉన్న వేతనాలతో పోలిస్తే పెద్దగా మార్పు లేదన్నారు. ముఖ్యంగా జీవో నెం.4 ప్రకారం ప్రస్తుతం స్కిల్డ్ కార్మికుడికి రూ.19,572 వేతనం ఉండగా, కొత్త ప్రకటనలో రూ.18,500 మాత్రమే ఇవ్వడం వల్ల కార్మికుడికి రూ.1,072 నష్టం జరుగుతోందని తెలిపారు.కాంట్రాక్ట్ లేబర్ జీవో నెం.11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో కార్మికులు రూ.13,098 నుంచి రూ.23,683 వరకు వేతనాలు పొందుతు న్నారని, ప్రభుత్వం చేసిన పెంపు కేవలం పేరుకే పరిమితమైందన్నారు. కరువుభత్యం అంశాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, దీనివల్ల కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సలహా మండలి అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.18,009 కనీస వేతనం, ప్రతి పాయింట్‌కు రూ.12కరువుభత్యం సిఫార్సు చేసిందని గుర్తుచేశారు. అలాగే 2021లో జారీ చేసిన ఐదు జీవోలకు ఇప్పటి వరకు గెజిట్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శన మన్నారు.1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుంటే కనీస వేతనం రూ.32 వేల వరకు రావాల్సి ఉంటుందని, అయినప్పటికీ కార్మిక సంఘాలు రూ.26 వేల కనీస వేతనం మాత్రమే డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు.కార్మిక సంఘాల సూచనలు, సలహా మండలి సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే కనీస వేతనాలను సవరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.

సంచిక: 356 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, మే 23, 2026



## పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 22(వార్త వేదిక సూర్య)

పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపి కిషన్ రెడ్డి ఆహ్వానం మేరకు మోండా డివిజన్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు పెట్రోల్, డిజిల్ అదనపు చేస్తూ కార్యకర్తలతో కలిసి మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మెట్రో ప్రయాణించారు.

## సెంట్రింగ్ కార్మికులను ఆదుకోవాలి

### మైలార్దేవ్‌పల్లి జోన్ కాంట్రాక్టర్ల డిమాండ్

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :






పెరుగుతున్న ఖర్చులు, గిట్టుబాటు కాని ధరలు, మరియు ప్రాణ సంకటంగా మారిన పని పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సెంట్రింగ్ కార్మికులను ఆదుకోవాలని మైలార్దేవ్‌పల్లి జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. తాపీ మేస్త్రీలకు అటావో -- సెంట్రింగ్ మేస్త్రీలకు బచావో అనే నినాదంతో శుక్రవారం వారు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. గత వారం రోజులుగా సెంట్రింగ్ పనులను బంద్ చేస్తూ నిరసనలు కొనసాగిస్తున్న కాంట్రాక్టర్లు, సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు ఇందిరా పార్క్‌లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు భారీగా తరలివెళ్లారు. ఇందులో భాగంగా దుర్గా కన్వెన్షన్ నుంచి ఆరాంఘర్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఆందోళన కార్యక్రమానికి మైలార్దేవ్‌పల్లి జోన్ అధ్యక్షుడు అడికె మల్లేష్, ముఖ్య సలహాదారు వేముల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాణాలను పణంగా పెట్టి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో సెంట్రింగ్ పనులు చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలి. మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ పనుల రేట్లను పెంచడంతో పాటు, కార్మికులకు ఆర్థిక చేయూత అందించాలన్నారు.

ఈ భారీ నిరసన కార్యక్రమంలో జోన్ సలహాదారులు ఎం. దర్శన్, గద్దె యాదగిరి, ఉపాధ్యక్షుడు శామర్తి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పి. అశోక్, కోషాధికారి ఎస్. బాల్‌రాజ్, సంయుక్త కార్యదర్శులు ఎం. దేవప్ప, సింహాద్రి, జి. రమేష్, ఎం. రమేష్, రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో రూ. 1000 కోట్ల భూ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి



### కాటేడాన్ బీజేపీ కార్యాలయంలో తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పడుకున్నారా? వాటా పంచుకుంటున్నారా?
- సీఎం పేరు చెప్పుకునే ఆ 'బ్రోకర్' వెనుక ఉన్న అసలు హస్తాన్ని బయటపెట్టాలి.
- 94 ఎకరాల భూ ప్రొసీడింగ్స్ రద్దు చేయాలి.. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు.



మైలర్ దేవ్ పల్లి, 22 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం అక్రమార్కులకు, భూ దందాలకు అడ్డాగా మారుతోందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. శంషాబాద్ మండలంలో కళ్ళు చెదిరేలా రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అడ్డగోలుగా చేతులు మారిపోతుంటే.. నాలుగు సార్లు గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. శుక్రవారం కాటేడాన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ భూ కుంభకోణానికి సంబంధించిన వివరాలను విలేకరుల ముందు ఉంచారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శంషాబాద్ మండలంలో రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అడ్డగోలుగా చేతులు మారిపోతుంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంట్లో పడుకున్నారా లేక డమ్మీగా మారిపోయారా? ఆయనకు తెలియకుండానే ఈ వ్యవహారం నడిచిందా? లేక తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారా? ఈ రూ. 1000 కోట్ల దోపిడీలో ఎమ్మెల్యే వాటా ఎంతో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. నేను సీఎంకి అత్యంత సన్నిహితుడిని, నా వెనుక పెద్దలున్నారు" అని చెప్పుకుంటూ ఒక సొసైటీ వైస్ చైర్మన్ నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా చక్రం తిప్పుతు న్నారని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. సీఎం పేరు వాడుకుంటూ బ్రోకరిజం చేస్తున్న సదరు నేత అండతోనే ఈ ల్యాండ్ స్కామ్ నడిచిందని, నాలుగు సార్లు గెలిచిన ప్రకాష్ గౌడ్ తన ఉనికిని కోల్పోయి కేవలం డమ్మీ ఎమ్మెల్యేగా మిగిలిపోయారని విమర్శించారు. ఇంత పెద్ద కుంభకోణంలో స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధి ప్రమేయం లేకుండా, కేవలం ఒక తహశీల్దార్ అంత సాహసం చేయగలరా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి వెళ్లాలని, కానీ ఇక్కడ శంషాబాద్ తహశీల్దార్ తానే 'సీసీఎల్ఏ' అనుకుని గత ఫిబ్రవరి 28న అడ్డగోలుగా ప్రొసీడింగ్స్ జారీ చేశారని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కోర్టు పేరు చెప్పి ఈ ఉత్తర్వులు ఇవ్వడం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో బయటపెట్టాలన్నారు. శంషాబాద్ మండలంలోని సర్వే నంబర్లు 172 నుండి 180 వరకు ఉన్న వివాదాస్పద ప్రభుత్వ భూములను, అలాగే సర్వే నంబర్ 626/1 పరిధిలోని క్రిమినల్ కేసులు ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు.

ఇప్పటికే 94 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారని, మరో 176 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అన్యాక్రాంతం చేయడానికి ఫైల్ సిద్ధం చేశారంటే శంషాబాద్‌ను దోచుకోవడానికి ఒక పెద్ద గ్యాంగ్ తయారైందని స్పష్టమవుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఏసీబీ దృష్టి సారించిందని, తహశీల్దార్‌ను పిలిపించి విచారి స్తున్నారని తెలుస్తోందని.. అయితే రాజకీయ ఒత్తిళ్లతో ఈ విచారణను నీరుగార్చకుండా, దీని వెనుక ఉన్న ఆ "సొసైటీ వైస్ చైర్మన్" ఎవరో, ఆ పెద్ద తలకాయలు ఎవరివో ఏసీబీ నిష్పక్షపాతంగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. . ఈ మీడియా సమావేశంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికకు మరింత ఊపు



### జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్ర మంలో భాగంగా రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరేలా అధికారులు కృషి చేయాలని నాయకులు సూచించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధ్య క్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్ర కమాలు, సంక్షేమ పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్రంగా చర్చించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, ఈర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రామ్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, నర్సింహా రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీకి 40 ఏళ్ల ఘన చరిత్ర

### - ప్రజా సేవ -- ఆధునిక పోలీసు వ్యవస్థకు ప్రతీకగా నిలిచిన అకాడమీ

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :



ఆర్బివిఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ 40వ వార్షికోత్సవ వేడుకలు గురువారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. నాలుగు దశాబ్దాలుగా పోలీసు శిక్షణ, ప్రజా సేవ, నాయకత్వ వికాసంలో విశిష్ట సేవలు అందిస్తున్న అకాడమీ ఈ సందర్భంగా తన ప్రస్థానాన్ని స్మరించుకుంది. వేడుకల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ సంచాలకులు, సీనియర్ పోలీసు అధికారులు, శిక్షణార్థులు, భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. 1986లో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీగా ప్రారంభమైన ఈ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీసు అకాడమీగా రూపాంతరం చెందింది. కాలానుగుణంగా సాంకేతికత, సైబర్ నేరాల భద్రత, సమాజ ఆధారిత పోలీసు విధానం వంటి రంగాల్లో శిక్షణ అందిస్తూ దేశంలోనే ప్రముఖ పోలీసు శిక్షణా సంస్థగా ఎదిగిందన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, "పోలీసు వ్యవస్థ ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలి. యూనిఫాం అధికారానికి మాత్రమే కాదు, సేవా భావానికి, క్రమశిక్షణకు, మానవత్వానికి చిహ్నం" అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ అమలు చేస్తున్న షీ టీమ్స్, సైబర్ క్రైమ్ నియంత్రణ, మహిళల భద్రత కార్యక్రమాలను ప్రశంసించారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం, చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. అకాడమీ సంచాలకురాలు అభిలాష బిష్ట్ మాట్లాడుతూ, "సంస్థలు వ్యక్తుల వల్ల కాకుండా తరతరాల సమిష్టి కృషితో నిర్మితమవుతాయి" అని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పరిశోధనాత్మక, సాంకేతికత ఆధారిత శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల వేడుకల్లో భాగంగా క్రీడా పోటీలు, రక్తదాన శిబిరం, విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, ప్రజా భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 40 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీసు అకాడమీ, భవిష్యత్తులో ప్రజా కేంద్రిత, సాంకేతికత ఆధారిత ఆధునిక పోలీసు విధానానికి ఆదర్శంగా నిలవాలని అధికారులు ఆకాంక్షించారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ మే 22 (వార్త వేదిక సూర్య ):-



ఉమ్మడి పీఏ పల్లి మండలం అంగడి పేట గేట్ హైవే పై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేటిఆర్ గారి ఆదేశానుసారం వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద ధర్న కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అనంతరం వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో శాపంగా మారిందని ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పాటు కోనె దిక్కు లేదన్నారు. రోజుల తరబడి వేచిచూసిన గాని కాంట వేసి లారిలల్లో మిల్లులకు తరలించే వారు లేరని రోజుల పాటు వడ్ల కుప్పల దగ్గర కాపల వుండాల్సి వస్తుందని .మరోపక్క కట్ షిట్ లేకుండా తాలు పేరిటి మిల్లర్ లతో కుమ్మకై నిలువు దోపిడి చేస్తున్నారు అని అన్నారు కేసిఆర్ హాయం లో రైతు ఆనందంగా వున్నారని మళ్లీ కేసిఆర్ రావాలని ప్రజలు కెసిఆర్ కోసం ఎదురు చూస్తున్నారు అని అన్నారు రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడి నట్లు చరిత్ర లో లేదని మళ్ళి పోరపాటున కూడా కాంగ్రెస్ పార్టీ గెలవదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన అండగా వుంటుందని . వడ్లు కొనుగోలు చేసి లారిల కొరత తీర్చాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు . కేసిఆర్ రైతు బంధు, రైతు బీమా తో రైతులను ఆదుకున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవరకొండ నియెజక వర్గ సభ్యులు కేతావత్ భిల్యా నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి పీఏ పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ సరిత నర్సింహ గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముత్యం రావు తోట కూరి పరమేష్ మండల కార్యదర్శి మారుపాక జగన్ ఎర్ర యాదగిరి చిలకమర్రి సర్పంచ్ దూదిపాల రాజెందర్ రెడ్డి, వద్దిపట్ల సర్పంచ్ శ్రీను, సర్పంచ్ కిషన్ నాయక్ దుగ్యాల సర్పంచ్ ఆడేపు నాగేష్ బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మునగాల అంజి రెడ్డి బోడ్డుపల్లి మహెందర్ కర్నాటి రవి రమావత్ శ్రీను నాయక్ హరి నాయక్, జైపాల్ నాయక్ మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్‌లో 'హైడ్రా' ఉక్కుపాదం!

### ఎయిర్‌పోర్ట్ కాలనీ సమీపంలో ఐదెకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం.. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేత

మైలర్ దేవ్ పల్లి, మే 22 ( వార్త వేదిక సూర్య ) :

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై 'హైడ్రా' అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెంబర్ 626/1 లోని సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొంతకాలంగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు, సదరు నిర్మాణాలు పూర్తిగా అక్రమమైనవని నిర్ధారించుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయాన్నే భారీ జేసీబీ



యంత్రాలతో ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు కూల్చివేతలను ప్రారంభించారు. కూల్చివేతల సందర్భంగా ఆక్రమణదారులు, స్థానికుల నుంచి ఎలాంటి నిరసనలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా



పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి, ఘటనా స్థలానికి ఎవరినీ రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఉద్రిక్తతలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు.

ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించి కట్టడాలు చేపడితే ఎంతటి వారైనా సరే సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.



## చింతపల్లి మండలం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడిత్య రమేష్ గారిని కలిసిన తీదేడు గ్రామ సర్పంచ్

దేవరకొండ మే 22 ( వార్త వేదిక సూర్య ):-

శుక్రవారం రోజు చింతపల్లి మండలం బి ఆర్ ఎస్ తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న - శేఖర్ రెడ్డి, గారి బృందం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారిని తమ నివాసం దేవరకొండలో మర్యాద పూర్వకంగా కలిశారు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి, బిఆర్ఎస్ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,రెడ్డి పరమేష్,మెరిక శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

## దేవాన్సి జన్మదిన వేడుకలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మే 22 ( వార్తలు వేదిక సూర్య):-



పీఏ పల్లి మండల పరిధిలోని మల్లాపురం గ్రామానికి చెందిన నేతాళ్ళ అనిత,లక్ష్మయ్య యాదవ్ గారి కూతురు దేవాన్సి జన్మదిన వేడుకలు కొండమల్లేపల్లి లోగల జనప్రియ గార్డెన్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మండల అధ్యక్షులు వల్లపు రెడ్డి,గుడి పల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,నరెందర్ నాయక్,వద్దిపట్ల సర్పంచ్ శ్రీను,తోటకూరి పరమెష్,వెంకట్, జగన్, రమావత్ శ్రీను,మహెందర్ బొడ్డు పల్లి,రవి,సత్యనారి, క్రిష్ణ రెడ్డి,హరి నాయక్,కోటేష్ దర్మపురం, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళనలు

దేవరకొండ మే 22 (వార్తా వేదిక సూర్య ):-





ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళనలు నిర్వహించడం జరిగింది .ప్రభుత్వం రైతుల విషయంలో శాపంగా మారిందని,ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పాటు కోనె దిక్కు లేదన్నారు.రోజుల తరబడి వేచిచూసిన గాని కాంట వేసి లారిలల్లొ మిల్లులకు తరలించే వారు లేరని రోజుల పాటు వడ్ల కుప్పల దగ్గర కాపల వుండాల్సి వస్తుందని తరుగు పేరుతో ఒక బస్తాకు 3 కిలోల చొప్పున తీయడం జరుగుతుంది అలాగే లారీలు వేటింగ్ చార్జి అని చెప్పి రైతుల దగ్గర బస్తాకు 2 రూపాయల చొప్పున వసూలు చేయడం జరుగుతుంది మరోపక్క కట్ షిట్ లేకుండా తాలు పేరిటి మిల్లర్ లతో కుమ్మకై నిలువు దోపిడి చేస్థున్నారు అని అన్నారు.కేసిఆర్ హాయం లో రైతు ఆనందంగా వున్నారని మళ్లీ కేసిఆర్ రాక కోసం ఎదురు చూస్తున్నారు అని రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడి నట్లు చరిత్ర లో లేదని మళ్ళి పోరపాటున కూడా కాంగ్రెస్ పార్టీ గెలవదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన అండగా వుంటుందని వడ్లు కొనుగోలు చేసి లారిల కొరత తీర్చాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.కేసిఆర్ రైతు బంధు రైతు బీమా తో రైతులను ఆదుకున్నారని ఆయన అన్నారు

# మహోన్నత వ్యక్తి పెన్న అనంతరామ శర్మ



## వారి ఆశయాలు ఆదర్శాలు నేటి యువతరానికి మార్గదర్శకం

## కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదు

నల్లగొండ బ్యూరో, మే 22 (వార్తా వేదిక సూర్య )

సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, స్వాతంత్ర సమరయోధులు పెన్నా అనంతరామ శర్మ అని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనములో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులకు ఇంకా భవిష్యత్తు లేదని కొందరు వాదిస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదని అన్నారు. అనంత రామ శర్మ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారని పేర్కొన్నారు. నిరంతరం పేదల హక్కుల కోసం పోరాడిన అనంతరామ శర్మ మన మధ్య లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు.

ఆయనతో మాకు సన్నిహిత సంబంధం ఉందని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన వ్యక్తి శర్మ అని పేర్కొన్నారు. పార్టీలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర కమిటీ సభ్యుడి వరకు పనిచేశారని గుర్తు చేశారు. కార్మిక ఉద్యమంలో అనేక యూనియన్లను నిర్మాణం చేయడంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. పాలకులు రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి రాజకీయాలు కలుషితమయ్యాయని నేటి నాయకులు స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న మోసపూరిత ప్రకటనలపై నేటి యువత ఆయన చూపిన అడుగుజాడల్లో పనిచేయాలని సూచించారు. వారి ఆశయాలు ఆదర్శాలు నేటి యువతరానికి మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పుచ్చకాయలు నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండంపల్లి సత్తయ్య, బి పరిపూర్ణాచారి, నలుపు రాజు సైదులు, మన్నెం బిక్షం, రవీందర్, బొల్లు రవీంద్ర కుమార్, పోలే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం అవసరం





## రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, మే 22 (వార్తా వేదిక సూర్య )

ప్రభుత్వ కార్యక్రమాల అమలు లో ప్రజల భాగస్వామ్యం అవసరమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బైపాస్ వద్ద ఉన్న ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా రైతులకు రైతు బీమా, రైతు భరోసా అలాగే 6 గ్యారంటీల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నది చెప్పారు. అయినప్పటికీ వివిధ రంగాలలో ఇంకా నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు పంటల మార్పిడికి వెళ్లాలని, దేశ,కాల , వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. రోజురోజుకు తగ్గిపోతున్న పశు సంపదను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలు ఉత్పన్నం అయ్యేందుకు మనమే కారణం కావద్దని, సమస్యల పరిష్కారం పై లోతుగా ఆలోచించాలన్నారు. విద్య, సాగునీరు ,వైద్య రంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు, మోడల్ పాఠశాలలు ఏర్పాటు,విద్యార్థులకు యూనిఫామ్స్ ,మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నదని, అంతేకాక రానున్న విద్యా సంవత్సరం నుండి అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదని, ఈ విషయంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం కోసం ట్రాక్టర్లు ఏర్పాటు చేశామని, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్నామని, జూన్ 2 నాటికి జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ఇంకా పలు కార్యక్రమాలు. చేయాల్సి ఉందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా అనేక కార్యక్రమాలను ప్రజల దగ్గరికి తీసుకు వెళ్ళినట్టు చెప్పారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ప్రజల కార్యక్రమాలతో అంకితమైన కార్యక్రమం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను, త్వరలో అమలు చేయనున్న కొత్త పథకం కుటుంబ జీవిత బీమా పథకాన్ని వివరించారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.

అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ కార్యక్రమం తో పాటు, అలైవ్ ,అరైవ్ , రోడ్డు భద్రత పై తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతుల కష్టాలు ప్రభుత్వంకు కనిపించడం లేదా

-కళ్లాల్లో ధాన్యం కొనుగోలు చేయక పోవడం వల్ల రైతుల కళ్లల్లో కన్నీరు ఆగడం లేదు

-రైతుల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ

-బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి

దేవరకొండ మే 22 ( వార్త వేదిక సూర్య):-

రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి అన్నారు.వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులపై దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు మేరకు దేవరకొండ మండలం కమలాపురం కొనుగోలు కేంద్రం వద్ద బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కళ్లాల్లో ధాన్యం కొనుగోలు చేయడం సరిగా లేకపోవడంతో రైతుల కళ్లల్లో కన్నీరు ఆగడం లేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని తెలిపారు.రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుందని అన్నారు.రైతు వ్యతిరేక పాలనకు ప్రజలే సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు.రైతుల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,రేపాని ఇద్దయ్య, జైహింద్ రెడ్డి,యాదయ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు

## తరుగు' పేరిట రైతులను నిలువు దోపిడీ చేయొద్దు

-రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతన్నల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయి

-ప్రభుత్వం వద్ద కొనుగోలు సక్రమంగా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి

దేవరకొండ మే 22 ( వార్త వేదిక సూర్య ):-



తరుగు పేరిట రైతులను నిలువు దోపిడీ చేయొద్దు అని పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి అన్నారు.శుక్రవారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారి పిలుపు మేరకు . నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతన్నల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయి అని ఆయన అన్నారు రోజుల తరబడి కల్లాల్లో ఉన్న ధాన్యపు రాశులను పరిశీలించిన ఆయన, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ధాన్యం తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో వడ్లు రోజుల తరబడి పేరుకుపోతున్నాయి అని ఆయన అన్నారు.రైతులు తీసుకొచ్చిన వడ్లలో అధికంగా తేమ, నాణ్యత పేరుతో అనవసర కోతలు విధిస్తున్నారు ఆయన తెలిపారు.పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు.పంట వేసిన నాటి నుంచి పండించిన పంటను అమ్ముకునే వరకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు.కాంటాలు సకాలంలో జరగక రైతులు ఎండలో, వర్షంలో రోజులు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది ఆయన అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని ఆయన అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఆలస్యం అవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోతున్నా సరైన రక్షణ చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన అన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కాంటాలు నిర్వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు.సరిపడా లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే తరలించాలి..రైతుల వడ్లలో అన్యాయ కోతలు నిలిపివేయాలి అని ఆయన కోరారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,సర్పంచులు పల్లా శ్రీకాంత్ రెడ్డి, ఆడరాపు హరిక్రిష్ణ,తోటకూరి వెంకటయ్య, స్థానిక ఉప సర్పంచ్ కడారి సైదులు, ముదిగొండ సంజీవ, అప్పనాల తిరుమల్,గుండాల వెంకట్, ఇటుకల రాజు, బొడ్డుపల్లి ఏడుకొండల,కడారి అచ్చయ్య, జక్కుల అంజి, కడారి శ్రీను, జబ్బు ఉమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



# బంజారా దైవం శ్రీ మేరమ్మ యాడి నూతన దేవాలయము సందర్శించి 1,00,116. రూపాయలు, అర్థిక సహాయం

**- బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

దేవరకొండ మే 22 (వార్త వేదిక సూర్య ):-



చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి, మానవత్ తండ లో నూతనంగా నిర్మించనున్న బంజారా దైవం శ్రీ శ్రీ మైరమ్మ యాడి ఆలయానీ తండ వాసుల ఆహ్వానం మేరకు గుడి నీ సందర్శించి గుడి నిర్మాణానికి తమ వంతు సహాయం కలవని బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారీ ని కోరగా తప్పకుండా నూతన గుడి నిర్మాణానికి తమ వంతు సహాయం గా 1,00, 116 రూపాయలు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.
అనంతరం తండ ప్రజలు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ గారిని శాలువాతో సత్కరించారు
అనంతరం ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, మానవత్ తండా సర్పంచ్ కవిత - హర్యా నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు పొల్లేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, చందంపేట మాజీ జడ్పీటీసీ సలహాదారులు రామావత్ మోహన్ కృష్ణ, ధర్మ నాయక్, బాలు నాయక్, గుడి పూజారి తిరుపతి, వార్డు మెంబర్ సబిత, పత్య నాయక్, రాజు, మహేష్, శ్రీను నాయక్, శ్రీకాంత్, లక్ష్మణ్ నాయక్, వినోద్, హేమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**అనుబంధ సంఘాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం జయ ప్రదం చేయండి**

**గో టు విలేజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం అవగాహన సదస్సు**

దేవరకొండ మే 22 (వార్త వేదిక సూర్య ):-



శుక్రవారం రోజు మల్లేపల్లి మండలం కేంద్రంలోని పాలకేంద్ర గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల దేవరకొండ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ గార్లు సంయుక్తంగా మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9% రిజర్వేషన్లు అమలవుతున్న విషయం మనందరికీ తెలిసిందే. కాబట్టి ఈ సాధించుకున్న ఫలాలను మాదిగ నిరుద్యోగులు, విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం పరుచుకునే విధంగా మందకృష్ణ మాదిగ గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు.
కావున దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు
ఈ సమావేశానికి దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జీ మారుపాక గోపాల్ మాదిగ అధ్యక్షత వహించారు
ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎదుల్ల ఎల్లయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ శ్రీను సీనియర్ నాయకులు అందుగుల జానయ్య, శ్రీను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటరమణ, రమణంపల్లి సైదులు, ఎమ్మార్పీఎస్ పి.ఏ మండల అధ్యక్షుడు మద్దిమడుగు ఫ్రాన్సిస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## వరుస రాబరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న

# అంతర్ జిల్లా గ్యాంగ్ అరెస్ట్




## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 22 (వార్తా వేదిక సూర్య )

నేషనల్ హైవే పోలీస్ స్టేషన్ల పరిధి లో వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని వరుస రాబరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరగాళ్ల గ్యాంగ్ ను నల్గొండ జిల్లా సీసీఎస్ పోలీసులు, కట్టంగూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ. 22 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో (ఏ 1) ఖమ్మం జిల్లా లోని బోనకల్ మండలం చిన్న బీరెల్లి, గ్రామానికి చెందిన పాకాల ధర్మ తేజ, (ఏ-2) బోనకల్ మండలం లోని రావినూతల గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా, (ఏ-3) ఎన్టీఆర్ జిల్లా లోని నందిగామ టౌన్ కు చెందిన సయ్యద్ రంజాన్ వలి ఉన్నారు. 10 మార్చి 2026 న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో కట్టంగూర్ మండలానికి చెందిన అయితగొని సునీల్ తన స్నేహితుడి తో కలిసి ముత్యాలమ్మగూడెం గ్రామ శివారులోని టిఫిన్ సెంటర్ వద్ద భోజనం చేసి తిరిగి బుల్లెట్ బైక్ పై వస్తుండగా, కట్టంగూర్ గ్రామ సమీపం లో రోడ్డు పక్కన బైక్ ఆపి నిలుచున్నారు. ఈ సమయం లో కారు లో వచ్చిన ముగ్గురు దుండగులు వారి పై దాడి చేసి, చంపుతామని బెదిరించి, సునీల్ మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్‌ను బలవంతంగా లాక్కొని పరారయ్యారు.
ఈ ఘటనపై బాధితుడు 15 మే 2026 న కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణ లో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారు. దర్యాప్తు లో భాగంగా 16 మే 2026 న నల్గొండ ఎక్స్ రోడ్డు, కట్టంగూరులో నిర్వహించిన వాహన తనిఖీల్లో (ఏ-2) షేక్ చాంద్ పాషా పట్టుబడగా, నేరానికి ఉపయోగించిన హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఇక పరారీలో ఉన్న (ఏ-1) పాకాల ధర్మ తేజ, (ఏ-3) సయ్యద్ రంజాన్ వలీ కోసం పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా, లారీ లో ప్రయాణిస్తున్న ఇద్దరు నిందితులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ప్రధానంగా సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల మధ్య హైవే వెంట ఒంటరిగా వెళ్తున్న వృద్ధులు, మహిళలు, బస్ సౌకర్యం లేని ప్రాంతాల్లో నడుచుకుంటూ వెళ్తున్న ప్రయాణికులను టార్గెట్ చేసేవారు. వారిని బెదిరించి, కొట్టి బంగారు ఆభరణాలు దోచుకునే విధంగా నేరాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి గత ఐదు సంవత్సరాలుగా ఖమ్మం, కోదాడ, సూర్యాపేట, చౌటుప్పల్ ప్రాంతాల్లో డకైటీలు, రాబరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ మొత్తం 18 కేసుల్లో నిందితులుగా ఉన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు రాత్రి వేళల్లో ఒంటరిగా ఖరీదైన బంగారు ఆభరణాలు ధరించి బయటకు వెళ్లవద్దని, డాబాలపై ఆభరణాలతో నిద్రించవద్దని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, సీఐ డి. చంద్రశేఖర్ రెడ్డి, శాలిగౌరారం ఇన్‌చార్జ్ సీఐ రాఘవరావు, కట్టంగూర్ ఎస్సై ఎం. రవీందర్, ఎస్సై డి. విజయ్ కుమార్, సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు విష్ణువర్ధనగిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, వహీద్ పాషా, కానిస్టేబుళ్లు సాయి, శివరాజ్, జునైద్, నరేశ్, నాగరాణి, అలాగే కట్టంగూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రామ్మోహన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఎండి. ముజీబ్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# విద్యార్థి ఉద్యమాలను బైండ్ ఓవర్ కేసులతో అణచలేరు

**ఎస్.ఎఫ్.ఐ**

**అక్రమ నియామకాలకు వ్యతిరేకంగా, ఎం. జి. యు అధీకారు ల తీరుకు నిరసనగా విద్యార్థి ఉద్యమాల ను మరింత ఉధృతం చేస్తాం**



నల్లగొండ బ్యూరో, మే 22 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమ ఔట్సోర్సింగ్ నియామకాలను ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకుల పై బైండ్ ఓవర్ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు . అక్రమాలకు పాల్పడకపోతే తప్పులు చేయకపోతే విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి, పోలీసు కేసులతో ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం వి.సి , రిజిస్ట్రార్ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. విద్యార్థుల నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేస్తూ, రోస్టర్ నిబంధనలు, పారదర్శకత లేకుండా నియామకాలు చేపడుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్న సమయంలో వాటిపై స్పష్టత ఇవ్వకుండా విద్యార్థి నాయకులను టార్గెట్ చేయడం దారుణం అన్నారు. యూనివర్సిటీలో అక్రమాలను బయటపెడుతున్న నాయకులపై ఒత్తిడి తెచ్చి ఉద్యమాన్ని ఆపేయాలని చూస్తే విద్యార్థి సమాజం చూస్తూ ఊరుకోదు అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ విద్యార్థి సంఘం బి ఆర్ ఎస్ వి నాయకుడు వాడపల్లి నవీన్ ను నార్కెట్‌పల్లి పోలీసుల ద్వారా ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేయించడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు అక్రమాలను ప్రశ్నించే ప్రతి విద్యార్థి గొంతును అణచివేయాలని చూసే వి.సి, రిజిస్ట్రార్ తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. లేకపోతే మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. తక్షణమే మహాత్మా గాంధీ యూనివర్సిటీ వి . సి బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘం నాయకుల పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ చిన్నారులను ఆశీర్వది

దేవరకొండ మే 22 (వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో దొంతునేని సంపతమ్మ ఫంక్షన్ హాల్ కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన ఎర్ర విజయ్ కుమారుల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ చిన్నారులను ఆశీర్వదించినారు. వారి వెంట రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ , మండల పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి ఉప సర్పంచ్ కడారి సైదులు యాదవ్ అప్పనాల తిరుమల్ , వేముల రాజు ఇటికాల రాజు గుండాల వెంకట్ యాదవ్, జబ్బు ఉమ్మయ్య యాదవ్ పొట్ట మురళి రవీందర్ రెడ్డి , జక్కుల అంజి యాదవ్, రేపాని ఇద్దయ్య యాదగిరి, హరికృష్ణ, బాలు, ఎర్ర కృష్ణ, ఎర్ర అశోక్, ముదిగొండ హరిదాస్, గుండాల శివ యాదవ్, గొట్టుముకుల శివ, భీఆర్ఎస్ నాయకులు, భీఆర్ఎస్ శ్రేణులు, పాల్గొన్నారు



# చలో హైదరాబాద్ మహాదర్న కరపత్రం ఆవిష్కరణ

దేవరకొండ మే 22 (వార్త వేదిక సూర్య ):-

దేవరకొండలో ఎల్‌హెచ్‌పిఎస్ నియోజగవర్గ కన్వీనర్ సబావత్ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెవెల్లా డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామిలాను అమలు చెయలాని డిమాండ్ చెస్తూ చలో హైదరాబాద్ మహాదర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎల్‌హెచ్‌పిఎస్ఎన్ నాయకులు మట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమెరకు ఈనెల 26 తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వాహిన్చే మహాదర్నాను నియోజగవర్గ కేంద్రం నుండి అధికసంక్యలో గిరిజనులు యువత మహిళలు ప్రజాప్రతినిధులు విద్యార్థులుపాల్గోని విజయవంతము చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మోహన్‌కృష్ణ, జరుపుల లోక్య నాయక్, కె హరిలాల్, బాలవద్దిరాజు, శంకర్ నాయక్, శోభన్ నాయక్, మన్నా నాయక్, సిర్య నాయక్, భాను నాయక్, హర్య నాయక్ తధితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం సంతలో అక్రమ వసూళ్లు పట్టించుకోని అధికారులు

మహేశ్వరం మే 22 వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారసంతలో నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని రైతులు బాధపడుతున్నారు మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల చిన్న రైతులు వారం సంతలో తాము పండించే కూరగాయలను అంగట్లో అమ్ముకోవడానికి వస్తున్నారు . వారి వద్ద నుండి తై బజార్ నిర్వాహకులు టమాట బాక్స్ కి 50 రూపాయలు సంచికి 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఉదయం రైతుల దగ్గర వసూలు చేసి సాయంత్రం అంగట్లో అమ్ముకునే వారి దగ్గర కూడా 150 రూపాయలు వసూలు చేస్తుంటే అడిగే వారు లేరన్నారు ఇదేంటి అని రైతులు ప్రశ్నిస్తే మేము లక్షలు పెట్టి కొన్నాము ఇలాగే వసులు చేస్తామని బెదిరిస్తున్నారని రైతులు వాపోతున్నామని ఆవేదన చెందుతున్నమని చెప్పారు. ఈ విషయమై రెండు వారాల ముందు మహేశ్వరం గ్రామపంచాయతీ సెక్రటరీ గారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని రైతుల ఆవేదన చెందుతున్నారు ఎటువంటి వసతులు కల్పించకుండా సూచిక బోర్డు ఏర్పాటు చేయకుండా విధివిధానాల రూపొందించకుండా రైతుల పొట్ట కొడుతున్న దళారుల ఆగడాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు,

# దుబ్బచెర్లలో స్మశాన వాటిక భూమి పై కన్ను

**అక్రమాలను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన గ్రామస్థుల ఫిర్యాదు**

మహేశ్వరం మే 22 వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండలంలోని దుబ్బచెర్ల గ్రామంలో ఎస్సీ మాదిగల స్మశాన వాటిక భూమిని అక్రమంగా వినియోగిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామ సర్పంచ్ లిల్లీమేరి భర్త ఏరువ స్లీవారెడ్డి మరియు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు.
గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్సీ వర్గానికి చెందిన స్మశాన వాటిక భూమిని స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలకు నష్టం జరుగుతోందని, ఎస్సీ వర్గాల హక్కులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు గ్రామస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.
ఈ నేపథ్యంలో గ్రామస్థులు ఎర్ర కృష్ణ, పొట్టగళ్ల అశోక్, ఎర్ర రాజు, నడ్డి నరేష్, నడ్డి నర్సింహా, పొట్టగళ్ల దేవేందర్, జాను నాయక్ తదితరులు కలిసి ఎంపీడీవో, ఎంఆర్వో, ఆర్డీవో, డీపీవోలకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతి భూమిపై జరిగిన అక్రమాలను వెంటనే పరిశీలించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూమిని తిరిగి గ్రామపంచాయతికి అప్పగించేలా చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులపై విచారణ జరపాలని వారు కోరారు.

# రేవంత్ రెడ్డి పై కేటీఆర్ విమర్శలు అవివేకం

**- ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, మే 22 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బండి భగీరథ విషయంలో అరెస్టు చేయించడం లో బారాస నేతల ఒత్తిడి తోనే అరెస్టు చేశారని పేర్కొనడం కేటీఆర్ అజ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మోత్కూరు విశ్రాంతిభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామేల్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిని షేక్ బషీర్ పెట్ జంక్షన్ పోలీసులు పట్టుకున్నారని పేర్కొన్నారు. ఓ ముఖ్యమంత్రిని పట్టుకొని హౌలే గాడు అంటూ కేటీఆర్ అదుపు తప్పి అజ్ఞానిగా మాట్లాడుతున్నారని,అన్నారు. అధికారం కోసం కేటీఆర్ ఇంకా పగటి కలలు అంటున్నారని కానీ... టిఆర్ఎస్ ను బి.ఆర్.ఎస్. గా ఎప్పుడైతే పార్టీ మార్చారో ఆ పార్టీ పాతాళ లోకం పోయిందని పేర్కొన్నారు. అమరుల త్యాగాల ఫలితంగా గత 10 ఏళ్లుగా అధికారాన్ని అనుభవించి అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఇంకా అహంకారంతో చిల్లర, మల్లర కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఇక నుంచి ఇటువంటి మాటలు బంద్ చేసుకోవాలని సామేల్ హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు విషయంలో గత భారత ప్రభుత్వ హాయంలో ఇబ్బందులు పడ్డారని, నాడు ఏ ఒక్క రైతు సందర్శించని నేడు బారాస నేతలు ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గరికి వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని విష ప్రచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పై నైతిక, రాజకీయ విలువలు మర్చిపోయి ఇంగిత జ్ఞానం లేకుండా కేటీఆర్ తన విధానాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు.

ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మెన్ చింతల విజయభా స్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు. 28న శంకరమ్మ కు సన్మానం. తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ముఖ్యమంత్రి అవకాశం కల్పించడం పట్ల ఎమ్మెల్యే సామేల్ హర్షం వ్యక్తం చేశారు. గత బారాస ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఉద్యమకారులలో ఏ ఒక్కరిని కూడా గుర్తించలేదన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలుగా నియామకమైన శంకరమ్మ ను ఈనెల 28న వై.జే. ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ పక్షాన సన్మానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొంటారని సామేల్ వివరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రతాపురం యాదగిరి స్వామి మృతి



**వలిగొండ మే 22 (వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం- వెంకటాపురం దేవస్థానం యందు గత 25 సం.లుగా అర్చకులుగా పనిచేయుచూ, దేవస్థానం అభివృద్ధికి ఎంతగానో సహాయ సహకారాలు అందించిన ప్రతాపురం యాదగిరి స్వామి (అర్చక) వారు శుక్రవారం ఉదయం 8.15 ని.లకు పరమపదించారని బాధా తప్త హృదయాలతో తెలియచేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుని ప్రార్థిస్తున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలియజేశారు.

## కారు, బైక్ డీ: ముగ్గురుకి త్రీవ గాయాలు



**మోత్కూరు మే 21 (వార్త వేదిక సూర్య ):**మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని చెరువుకట్ట (శ్రీకాంతాచారి) చౌరస్తా వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. కొత్త బస్టాండ్ వైపు నుంచి వేగంగా వస్తున్న , బైక్ (ఎ .పి.10 ఏ .హెచ్.9017) స్థానిక చెరువుకట్ట వద్దకు రాగానే మోత్కూరు నుంచి కొండగడపకు వెళ్తున్న కారు ( టీఎస్ 08 హెచ్.పి. 3512) పరస్పరం ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మోత్కూరు నుంచి కొండగడప వైపు వెళ్తున్న కారు, పోలీస్ స్టేషన్ వైపు నుంచి వస్తున్న బైక్ చెరువుకట్ట వద్ద కొండగడప రోడ్డులోకి మలుపు తిరుగుతున్న సమయంలో పండ్ల బండి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. బైక్‌పై ఉన్న ముగ్గురు వ్యక్తులు గాలిలోకి ఎగిరి కారు బ్యానెట్, మిర్రర్‌పై పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న నాజర్, అజ్విల్, దిల్వార్ అనే ముగ్గురు గాయపడ్డారు. వీరు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ కార్మికులు స్థానిక సునీత వైన్స్ దుకాణానికి ఎదురుగా ఓ అద్దె గదిలో ఉంటూ తాపీ మేస్త్రి పనులు చేస్తున్నట్లు సమాచారం. పశ్చిమబెంగాల్ లోని వారి స్వగ్రామంలో పండగ నిమిత్తం శుక్రవారం స్వగ్రామాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఈ సమాచారం అందుకున్న ఎస్సై కె.సతీష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హోటల్‌లో భోజనం తీసుకొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతినగా,బైక్ పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాదానికి గురైన రెండు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెండ్లి పోలీసుల వ్యవస్థపై ప్రజలలో నమ్మకం

-

**రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు వర్రె వెంకటేశ్వర్లు**



**మోత్కూరు, మే 22 ( వార్త వేదిక సూర్య):** పోలీసుల పట్ల నమ్మకం కలిగి ఉన్నప్పుడే మంచి జరుగుతుందనే భావన ప్రజలలో ఏర్పడిందని రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం యాదాద్రి జిల్లా మోత్కూరులో విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పట్ల పోలీసులు సత్సంబంధాలు ఉ ండటంతో అనెక్ట్ అధికారిపై ఎదుటి వారిపై సమస్యల పట్ల నమ్మకం ఉంటుందన్నారు. ప్రజలకు నమ్మకం కలిగినప్పుడే దాని ద్వారా ప్రజలకు పోలీసులకు సత్సంబంధాలు పెరిగి ఫ్రెండ్లి పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. ఫ్రెండ్లీ, పోలీస్ వ్యవస్థ మెరుగు పడేందుకు ఎస్ఐ.నుంచి డిజిపి వరకు ప్రజలు,మీడియా కూడా సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజలకు మరింత దగ్గర కావడానికి పోలీస్ వ్యవస్థ పెంపొందించేందుకు పోలీస్ అథారిటీ కమిటీతో సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు పోలీసు నుంచి సంపూర్ణ సహకారాలు అందకుంటే తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. దేశంలో టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మహిళ, సైబర్ నేరాలపై అవగాహన పారదర్శకంగా నిర్వహిస్తుందని చెప్పారు. చట్టాలపై అవగాహన దేశంలో అవినీతి తీయాలంటే ఎన్జీవో సంస్థలు కృషి చేయాలన్నారు. ప్రతి అధికారి అవినీతి నిర్మించుటకు సమాచారం హక్కు చట్టం ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ సమాచారం ద్వారా అవినీతి బయటపడుతుందని, ఈ చట్టంపై రాష్ట్రంలో రెండు శాతం మాత్రమే ప్రజలకు తెలుసునని, ఇంకా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాను సమాచార చట్టం కమీషనర్ ఉన్న సమయంలో 10 నుంచి 12 వేలు ప్రజల సమస్యలను పరిష్కరించాలని వెంకటేశ్వర్లు తెలిపారు. సమాచారం చట్టం క్రింద పనిచేసేవారిని బ్లాక్ మెయిల్ అనుకుంటున్నారని కానీ..అలా అనడానికి ఇది సరైంది కాదన్నారు.

## రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు వర్రె వెంకటేశ్వర్లకు జర్నలిస్టులు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, మే 22 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి తొలిసారిగా వచ్చిన రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లులను శుక్రవారం విశ్రాంతి భవనంలో టి యు డబ్ల్యూజె (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టులు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. మోత్కూరు కు సిఐ డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి. గుండాల, ఆత్మకూరు( ఎం) అడ్డగూడూరు, మండలాలకు అనుసంధానంగా ఉన్న మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీఐ, డి.ఎస్.పి కార్యాలయాలు ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎస్.ఎన్.చారి, కాగితాల నర్సిరెడ్డి,ఆకవరం శ్రీనివాసచారి, గుంటి అయిలయ్య, గాదెబోయిన నాగరాజు, బుర్ర శ్రీను,వారాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో అగ్నిప్రమాదం.. గడ్డి వాములు దగ్ధం

**- లక్ష రూపాయల నష్టం**



**మోత్కూరు, మే 22 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇంగిసమ్మకుంట సమీప పంట పొలాల్లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చెరువుగట్టు కింద ఉన్న పొలాలల్లో కోయకాలకు మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి సమీపంలోని గడ్డి వాములను అంటుకున్నాయి. గాలిహోఉధృతికి మంటలు మరింత వేగంగా వ్యాపించి రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. సమీపంలో పశువుల కొట్టాలు కూడా ఉండటంతో పరిస్థితిహోఆందోళనకరంగా మారింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. మరోవైపు అక్కడికి చేరుకున్న రైతులు కొట్టాలల్లో ఉన్న పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.మంటలు గడ్డి వాములను చుట్టుముట్టి ఎగసిపడుతుండడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో బాధిత రైతులు నిలిగొ ండ రమేష్,నిలిగొండ సోమయ్యలకు చెందిన సుమారు వెయ్యి మోపుల గడ్డి పూర్తిగా దగ్ధమైంది. పశువుల మేత కోసం ఎంతో కష్టపడి నిల్వ చేసుకున్న గడ్డి అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గుర్తుతెలియని వ్యక్తులు కోయకాల వద్ద నిప్పు పెట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గడ్డి పూర్తిగా దగ్ధమవడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## వర్రె వెంకటేశ్వర్లను కలిసిన నాయకులు



**మోత్కూరు, మే 22 ( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లుల ను శుక్రవారం స్థానిక విశ్రాంతిభవనంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, గ్రంథాలయ ం చైర్మెన్ కోమటి మత్స్యగిరి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ ,పాలోజు శేఖరాచారి, సజ్జనంపాం డు,గడ్డం అనిల్ కుమార్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి మృతి పట్ల సంతాపం



**మోత్కూరు, మే 22 ( వార్త వేదిక సూర్య ):** మున్సిపల్ కేంద్రానికి చెందిన పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం రాంరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, గడ్డం సోమనర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ గనగాని శైలజ నర్సింహా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, మందుల సురేష్, సుంకి శాల అనిల్, చింతల విజయభాస్కర్ రెడ్డి, జినుకల కనకయ్య, అవిశెట్టి నాగరాజు రాజాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్



**మహేశ్వరం మే 22 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం గ్రామ రూప వెడ్స్ ప్రవీణ్ ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో విఆర్ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణగంటి చంద్రయ్య కూతురు రూప వెడ్స్ ప్రవీణ్, ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు దానప్ప గారి కిరణ్, పేయ్యాల మహేందర్, దండు కృష్ణ, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు,

## వర్తక సంఘంను రద్దు చేయకుంటే ఉద్యమిస్తాం

**- బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,**
**పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్**




**యాదగిరిగుట్ట మే 22 (వార్త వేదిక సూర్య ) :** యాదగిరి గుట్టలోని కొండపైన ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసి అతి తక్కువ కిరాయిని దేవస్థానం కు కడుతూ, కొత్తవారికి ఉపాధి కల్పన లేకుండా భక్తులను దోపిడీ చేస్తున్నటువంటి వర్తక వ్యాపారులకు మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దుకాణాలను, 10 ఏళ్లు పొడిగించాలని సిఫారసు చేయడం నిజంగా సిగ్గుచేటు, దేవస్థానం ఏమైనా ఎమ్మెల్యే సొంత ఆస్తా అని అడుగుతున్నాం, కోట్ల ఆస్తిపరులు అయినటువంటి వర్తక వ్యాపారులకు పేదలుగా పేర్కొని తిరిగి వారిని పొడిగించాలని ఈవో గారికి సిఫారసు చేయడం నిజంగా బాధాకరమైన విషయం. ఎన్నో రోజుల నుండి యాదాద్రి లోని వివిధ రాజకీయ పార్టీలు, నిరుద్యోగ యువకులు అందరూ కలిసి పోరాటం చేస్తుంటే, ఇవేమీ పట్టనట్టు ఎమ్మెల్యే వారిని పొడిగించాలని ఎలా సిఫారసు చేస్తారు...? పట్టణంలోని ఎంతోమంది రైతులు తమ భూములను కోల్పోయి, దుకాణాలను కోల్పోయి, ప్లాట్లను కోల్పోయినారు, వారికి సరైన నష్ట పరిహారం అందలేదు. మరి వీళ్ళు ఏం కోల్పోయారని వీళ్ళను తిరిగి పొడగింపు ఇస్తారని చెప్పి మేము అడుగుతా ఉన్నాం, కావున తక్షణం ఆ లేఖను ఉపసంహరించుకొని వర్తక సంఘం రద్దుచేసి స్థానికులకు షాపులు వచ్చేలాగా వేలం వేయాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో ముమ్ముందు ఇంకా తీవ్ర పరిణామాలు ఉంటాయని చెప్పి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ , మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్, సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్, లెంకలపల్లి శ్రీనివాస్ , పట్టణ కార్యదర్శులు సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్ , పలుగుల సురేష్, మిర్యాల కృష్ణ, వంశీ, మెరుగు వెంకటేష్, నవీన్, శివరాత్రి వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్‌కు వాటర్ ఫిల్టర్ అందజేత

**వలిగొండ : మే 22 (వార్తా వేదిక సూర్య)**

ఎఫ్ ఎస్ సి ఏ క్లబ్ వలిగొండ వారి సామాజిక బాధ్యతలో భాగంగా, వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై యుగంధర్ గౌడ్ కి బ్లూ స్టార్ బాటిల్డ్ వాటర్ డిస్పెన్సర్ (హాట్, నార్మల్ డ కోల్డ్ వాటర్ ఫిల్టర్ ) ను అందజేశారు.

ఎఫ్ ఎస్ సి ఏ వలిగొండ వారి సౌజన్యంతో , అందుబాటులో ఉన్న సభ్యుల సమక్షంలో ఈ వాటర్ డిస్పెన్సర్‌ను వలిగొండ పోలీస్ స్టేషన్ అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా, సమాజ సేవలో ముందుంటూ అవసరమైన చోట చేయూతనందిస్తున్న ఎల్బీనగర్ శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని, ఎఫ్ ఎస్ సి ఎ క్లబ్ వారు చేస్తున్న కార్యక్రమాలను స్థానికులు మరియు పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపి రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎ అధ్యక్షుడు బత్తిని శెట్టయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, పోలేపాక నాగేందర్, బత్తిని బాల్ శెట్టి, సుంకి వెంకటేష్, పాలకూర్ల వెంకటేష్, జిల్లా చందు, పబ్బు వెంకట రమణ, పబ్బు శెట్టయ్య, ఎల్లంకి మురళీ, కీర్తి రమేష్, పోలేపాక బిక్షపతి , సాయిని యాదగిరి ఎఫ్ఎస్ సి ఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 356
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం,
మే 23, 2026

# రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తా



**మోత్కూరు, మే 22 (వార్త వేదిక సూర్య):** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం యేసయ్య మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్లతో ధాన్యం దిగుమతి గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సింగిల్ విండో కార్యాలయం సంఘం కార్యదర్శి కే వరలక్ష్మి ఉన్నారు.

# భారత్ గ్యాస్ డెలివరీ బాయ్స్ హమాలీలకు మజ్జిగ పంపిణీ



**మోత్కూరు, మే 22 (, వార్త వేదిక సూర్య):** మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో పనిచేస్తున్న వాహనాల దారులకు ఎండ త్రివతను గుర్తించి చేతులకు బ్లౌజులు, టోపీలు, మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందించినట్లు గ్యాస్ గోదాం ఇంచార్జ్ చిప్పలపల్లి యాదగిరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు గ్యాస్ మొహనా దారులను ఇబ్బందులు చేయవద్దని, ప్రతిరోజు ఏ ఏరియా సంబంధించిన ఆ ఏరియాకు గ్యాస్ సిలిండర్లను చేస్తున్నామని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.

# కెఎల్ఆర్ సహకారంతో మహేశ్వరం లో అభివృద్ధి పనులు

**- మహేశ్వరం గ్రామ 6వ వార్డులో హెచ్ఎండిఏ నిధులతో**
**సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు నాయకులు**



**మహేశ్వరం మే 22 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో 6 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో హెచ్ఎండిఏ నిధులు 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్,గ్రామపంచాయతీ సభ్యులు కడమోని స్వాతి ప్రభాకర్, షేక్ ఆజం, ఆకుల వీరిబాబు, రూకేష్ నాయక్, సున్నం స్వప్న కృష్ణ, స్వర్ణ గంటి సంజీవ, కాకి పరమేష్ ముదిరాజ్, పోల్కం సునీతా మహేందర్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం గ్రామ 11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్,10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు గాజుల నరసింహ, కున శ్రీనివాస్, ఏపూరి వెంకటయ్య, షేక్ షానవాజ్, తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో

# ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ అయిలయ్య





**యాదగిరిగుట్ట మే 22 (వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్టకు మే 23 తారీకున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అధికారు లు చేపట్టిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీ క్ష నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. లాగే ముఖ్య మంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను సందర్శించి, అక్కడ చేపట్టిన సదుపాయాలను పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పా ట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడు తూ, ముఖ్య మంత్రి పర్యటనను విజయ వంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచే యాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదగిరిగుట్టకు ముఖ్యమంత్రి రాకతో టెంపుల్ సిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమే టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ఆలోచన

**- వ్యాపార కోణం లేదు..**
**వివాదాలకు తావు లేదు**
**- ఎక్స్ పీరియం ఎకో పార్కు ఫౌండర్ రాందేవ్ రావు**



**మొయినాబాద్ మున్సిపాలిటీ 22 (వార్త వేదిక సూర్య) :** ప్రకృతిపై అపార మైన ప్రేమ, గ్రామీణ సంస్కృతిపై ఉన్న గౌరవంతోనే 'టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ఎక్స్ పీరియం-2026ను నిర్వహించాలనే ఆలోచన చేశాం తప్ప, ఇందులో ఎలాంటి వ్యాపార కోణం కానీ, స్వలాభం కానీ లేదని ఎక్స్పీరియం ఎకో పార్కు ఫౌండర్ రాందేవ్ రావు స్పష్టం చేశారు. సమాజంలో కొందరు వ్యక్తులు ఈ ఫెస్టివల్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో... ఎవ దీని వ్యక్తిగతంగా విమర్శించకుండా, ఎవరి మనోభావాలను గాయపరచకుండా, తన ఆలోచనల వెనుక ఉన్న నిష్కల్మషమైన ఆశయాన్ని ఆయన వివరించారు. సమాజంలో అనవసర వివా దాలకు తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే ఈ 'టాడి ఫెస్టివల్'ను రద్దు చేసుకుంటున్నట్లు శుక్రవారం మీడియా సమావేశంలో రాందేవ్ రావు ప్రకటించారు. ఈ రద్దు నిర్ణయం వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని, ప్రకృతిపై తమకున్న ప్రేమ ఎప్పటికీ తగ్గ దన్నారు. భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రకృతి వనాల అభివృద్ధి కోసం తమ వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

కల్లుకు ప్రాచుర్యం కల్పించాలన్నదే ఉద్దేశం..

టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ఎవరికీ వ్యతిరేకం కాదు. ఎవరి బిజినెస్ ని లాక్కోవడానికి కాదు. నేను నా ఇతర వ్యాపారాలను వదిలి గీత కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ఈ టాడి మ్యూజికల్ ఫెస్టి వల్ నిర్వహించాలనుకున్నానని రాందేవ్ రావు వివరించారు. నేను ఒక గ్రీన్ లవర్ని.... కల్లు మీద ఉన్న అభిమానంతో తాటి చెట్లను కూడా కలెక్ట్ చేయడం జరిగిందని, దాదాపు 270 వెరైటీల తాటి చెట్లను ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి తెచ్చి, దాదాపు 10 కోట్లు వెచ్చించి, ఇండియాలో ఎవరి దగ్గర లేనన్ని చెట్లను తను సేకరించినట్లు గుర్తు చేశారు. కల్లు మీద ఉన్న ప్రేమతో వివిధ దేశాల్లో స్టడీ చేశానని, తాటి సంబంధిత ప్రొడక్ట్స్ మార్కెట్ సిచు యేషన్ ఏంటి అని తెలుసుకుని ఇక్కడ కల్లుకు ప్రాచుర్యం కల్పిం చాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలనుకున్నానని తెలిపారు. ఇంత అభిమానం ఉన్న తనను కొందరు ఎందుకు నెగిటివ్ గా తీసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. తాను గవర్నమెంట్ తో కుమ్మక్కయ్యానని కొత్త ట్విస్ట్ తెరపైకి తీసుకువచ్చారని, కల్లును ఇష్టపడే వ్యక్తిగా, కల్లుకు ప్రాచుర్యం కల్పించాలన్నదే నా ఉద్దేశమని, మరీ ముఖ్యంగా కల్లును ఒక స్టేటస్ సింబల్లా చేయాలని అనుకుంటున్నానని వివరించారు. టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ప్రకటన సందర్భంలో నేను కల్లు బిజినెస్ చేస్తానని ఎక్కడా అనలేదని స్పష్టం చేశారు.. ఇది రాష్ట్ర డ్రింక్ గా డిక్లేర్ చేయమని కూడా నేను అన్నానని. ఇందులో తప్పేముందన్నారు. ఒక ఎకరంలో ఈత చెట్లు, తాటి చెట్లు, జీళ్లు చెట్లు పెడితే గీత కార్మికులు ఫార్మింగ్ చేసుకోవచ్చని.. ప్రతి ఒక్కరూ చేస్తే వారి లైవ్లీహుడ్ బాగుంటుందన్నారు. కేవలం అభిమానంతో, గవర్న మెంట్ కు ఒక కనువిప్పు రావాలనే ఉద్దేశంతోనే తప్ప.. ఇందులో కొందరు ఈ కార్యక్రమాన్ని నెగిటివ్ చూడడాన్ని తీవ్రంగా రాందేవ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. టాడి ఫెస్టివల్ ఎవరికీ వ్యతిరేకం కాదు.

మారుతున్న కాలంతో పాటు గీత వృత్తిని, కల్లు అనుబంధ ఉత్ప త్తులను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాందేవ్ రావు చెప్పారు. తనపై నెగిటివ్ ప్రచారాలు చేసే వారు వాస్తవాలను గ్రహించుకోవాలని, తనపై ఉన్న ఆపోహలను, ప్రతికూల భావాలను తొలగించుకోవాలని, గీత కార్మికుల సంక్షేమానికి తన వంతు బాధ్యత పోషిస్తానని రాందేవ్రావు తెలిపారు. ఈ సంద ర్భంగా గ్రామీణ జీవన విధానంలో భాగమైన తాటి చెట్టు విశిష్ట తను నేటి తరానికి పరిచయం చేయాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమానికి చేపట్టాలనుకున్నానని రాందేవ్రావు చెప్పారు. మానవ జీవన ప్రయాణంలో తాటి చెట్టు పాత్ర అనన్యసామాన్యం. తాటి ఆకులతో ఇళ్లకు కప్పులు వేసుకోవడం, తాటి చాపలు, తాటి విసన కర్రలు, తాటి బుట్టలు చేయడం, తాటి ముంజలు వేసవిలో ఇచ్చే చలువ, ఆరోగ్యం అమూల్యం తదితర అంశాలు మన సంస్కృతిలో భాగమని వివరించారు. తాటి చెట్టు వేరు నుంచి చివరి ఆకు వరకు ప్రతిదీ మానవాళికి ఉపయోగపడేదేనని, అలాంటి వృక్షసంపదను, గ్రామీణ కళలను గౌరవించాలనేదే ఆశ యంతో టాడి ఫెస్టివల్ చేపట్టి.. తద్వారా గీత కార్మికులకు అండగా తన వంతు బాధ్యతగా నిలవాలనుకున్నానని వివరించారు.

**కల్లు వ్యాపారంతో సంపాదిస్తున్నానని నిరూపిస్తే రూ.కోటి ఇస్తా..**

తాను కల్లు వ్యాపారం ద్వారా సొమ్ము సంపాదిస్తున్నానని లేదా ఆ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్నానని ఎవరైనా నిరూపిస్తే, వారికి రూ. కోటి బహుమతిగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని రాందేవ్ రావు సవాల్ విసిరారు. పనిగట్టుకుని తనను టార్గెట్ చేస్తూ పాయింట్ అవుట్ చేస్తున్న వారు ఈ సవాల్ను స్వీకరించా లని, ఆధారాలు ఉంటే తన ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జరిగిన ఒక అధికారిక సమావేశంలో తాను కేవలం సంప్రదాయ వృత్తుల ప్రోత్సాహం, మార్కెటింగ్ కోణంలోనే కొన్ని సూచనలు చేశానని స్పష్టం చేశారు. ఐదు నక్ష త్రాల (ఫైవ్ స్టార్) హోటళ్లతో పాటు అన్ని బార్లలో బీరుతో పాటు కల్లును కూడా అందుబాటులో ఉంచి విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, దీనివల్ల స్థానిక గీత కార్మికులకు మేలు జరుగు తుందనే ఉద్దేశంతోనే ఆ ప్రతిపాదన చేశానని వివరించారు. ఈ భావనను తప్పుగా చిత్రీకరిస్తూ కొందరు రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 'నాకు సొంతంగా ఎలాంటి కల్లు వ్యాపారం లేదని, అందులో పెట్టుబ డులు కూడా లేవని స్పష్టం చేశారు. కేవలం గీత కార్మికుల సంక్షేమం కోసమే మాట్లాడాను తప్ప, నా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్నారు..

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యడం నిషేధం

**- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు**
**గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత**



**మహేశ్వరం మే 22 వార్త వేదిక సూర్య :** గ్రామ పంచాయతీ మహేశ్వరం ప్రజలందరికీ తెలియజేయు ముఖ్య గమనిక: బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నిషేధంగ్రామ పంచాయతీ మహేశ్వరం ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా మహేశ్వరం గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత. రోడ్లపై, వీధుల్లో మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. కావున, ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతి మహేశ్వరం విధించబడిన ఈ క్రింది నియమ, నిబంధనలను తప్పక పాటించవలసిందిగా ఆదేశించడమైనది. చెత్తను రోడ్లపై వేయవద్దు: ఇండ్ల నుండి వచ్చే తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించి, గ్రామ పంచాయతీ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలి. కఠిన జరిమానా: నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో, రోడ్ల పక్కన లేదా ఖాళీ స్థలాలలో చెత్త వేసినట్లు తెలిస్తే గ్రామంలో చెత్త వేస్తే భాహిరంగ ప్రదేశాలలో బిగించబడిన జజ ఫుటేజీల ద్వారా చెత్త వేసే వారిని గుర్తించి రూ. 5000/- (ఐదు వేల రూపాయలు) జరిమానా విధించబడుతుంది. చట్టపరమైన చర్యలు: తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం / నిబంధనల ప్రకారం చెత్త వేసే వారిపై భారీ జరిమానాతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. మహేశ్వరం గ్రామాన్ని స్వచ్ఛమైన, పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీకి సహకరించవలసిందిగా కోరడమైనది.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**